క్లుప్తంగా

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



తిరుమలలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, సోదరుడు మధు

పటాన్‌చెరు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పటాన్‌చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సమస్యకు పరిష్కారం

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని చింతకుంట సమీపంలో శనివారం నర్సాపూర్ నుంచి జోగిపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సాంకేతిక సమస్య వల్ల నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండడాన్ని అటుగా వెళ్తున్న ఎంపీ బీబీ పాటిల్ విషయం తెలుసుకుని ఆర్టీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పోస్ట్ మాస్టర్లు

సంగారెడ్డి టౌన్: ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పోస్టాఫీస్ సిబ్బంది పిలుపునిచ్చారు. శనివారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ ఇచ్చిన పిలుపుమేరకు సంగారెడ్డి హెడ్ పోస్టాఫీస్ సిబ్బంది పోస్ట్ ఆఫీస్ నుంచి ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగానికి సంబంధించిన నినాదిస్తూ ర్యాలీ నిర్వహించారు. పోస్ట్ మాస్టర్ రమావత్ సురేష్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ గౌడ్, సీపీసీ మేనేజర్ వనజ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భద్రతపై దృష్టి సారించాలి

ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి

రాయికోడ్(అందోల్): తమ పిల్లల భద్రతపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఎస్ఐ వెంకటరెడ్డి సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులున్నాయని పిల్లలపై నిర్లక్ష్యం వహించవద్దన్నారు. పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏమి చేస్తున్నారనే విషయాలను కనిపెట్టాలన్నారు. సెల్‌ఫోన్, మద్యం, డ్రగ్స్ వంటివాటికి దూరంగా ఉంచి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలన్నారు. పోలీసు శాఖ సేవలు వినియోగించుకోవాలని కోరారు.

ఆరోగ్య కేంద్రానికి ఫర్నిచర్ అందజేత



ఫర్నిచర్ అందజేస్తున్న సాయిచరణ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఫర్నిచర్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్ తనయుడు సాయిచరణ్ గౌడ్ తన సొంత నిధులతో శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో సరైన ఫర్నిచర్ లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే తనవంతు సహాయంగా అందజేశామని చెప్పారు.

గీతం అధ్యాపకుడికి పరిశోధనా ప్రాజెక్టు

పటాన్‌చెరు టౌన్: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ సింఘుకు భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగానికి చెందిన పరిశోధనా బోర్డు భూగర్భ జలాల అంచనా కోసం ప్రాజెక్టును మంజూరు చేసింది. ఈ విషయాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ అఖిలేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 36నెలల కాల వ్యవధి గల ఈ ప్రాజెక్టుకు రూ.32.03లక్షల గ్రాంటును మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ పరిశోధనలో సాయపడేందుకు గాను జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) అవసరం ఉందని, వాటర్ రిసోర్సెస్ లేదా పర్యావరణ ఇంజనీరింగ్‌లో ఎంఈ/ఎంటెక్ డిగ్రీతో పాటు గేట్ అర్హత సాధించిన వారికి ప్రాధాన్యం ఉంటుందని డాక్టర్ అఖిలేష్ పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 782 823 4148ను సంప్రదించాలని కోరారు.

అందోల్‌లో పరిశ్రమల ఏర్పాటుకు కృషి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- ఉత్సాహంగా పాల్గొన్న నేతలు, కార్యకర్తలు



జోగిపేట(అందోల్): పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న బీబీ పాటిల్ తదితరులు



పటాన్‌చెరు టౌన్: టిఫిన్ బైఠక్‌లో..

జోగిపేట (అందోల్): అందోల్ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని జహీరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ హామీ ఇచ్చారు. శనివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగిపేట పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన అందోల్, నారాయణఖేడ్ ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల్లో బీజేపీకి ఓట్లువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కులకర్ణి, పార్టీ నేతలు చంద్రశేఖర్, ప్రభాకర్‌గౌడ్, రవి, జగన్నాథం, సుజిత్, జగదీశ్వర్, సుమన్, శివశంకర్, నవీన్, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ శ్రేయస్సు కోసమే

పటాన్‌చెరు టౌన్: దేశ శ్రేయస్సు కోసం స్థాపించిన పార్టీ బీజేపీ అని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బ్లాక్ ఆఫీస్ ఆవరణలో టిఫిన్ బైఠక్ నిర్వహించి ఎన్నికలపై చర్చించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, మురళీధర్, నరేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సాధ్యం..

హత్నూర(సంగారెడ్డి): దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నాగ ప్రభుగౌడ్ అన్నారు. మండలం చీక్ మద్దూర్ గ్రామంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం, గౌరయ్య, నర్సింహులు, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



హత్నూర(సంగారెడ్డి): చిక్ మద్దూర్ గ్రామంలో..



న్యాల్‌కల్(జహీరాబాద్): గంగ్వార్ చౌరస్తా వద్ద..



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): జెండాను ఆవిష్కరిస్తున్న సుధాకర్



రాయికోడ్: బీజేపీ జెండాను ఆవిష్కరించిన నాయకులు

ఖేడ్‌లో..

నారాయణఖేడ్: మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ కార్యాలయంతో పాటు వివిధ బూత్‌లలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, ఓబీసీ రాష్ట్ర నాయకుడు సాయిరాం, ఎస్సీ మోర్చానాయకుడు సుధాకర్, జిల్లా అధికారప్రతినిధి సతీష్ కుమార్ తదితరులు పార్టీ జెండాలు ఆవిష్కరించారు. అలాగే రుద్రార్ గ్రామంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు దశరత్ జెండా ఆవిష్కరించారు.

గంగ్వార్ చౌరస్తా వద్ద..

న్యాల్‌కల్(జహీరాబాద్): గంగ్వార్ చౌరస్తా వద్ద మండల పార్టీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ నాయకులు మల్లేష్, రాహుల్, శ్రీకాంత్, ఓనంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సిద్దారెడ్డి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు..

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): క్రమశిక్షణకు మారుపేరు బీజేపీ అని మండల అధ్యక్షుడు సుధాకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంబదాసు, వీర కృష్ణారెడ్డి, కృష్ణాగౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీకాంత్, ప్రశాంత్, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాలు కాపాడండి..

సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి



ధర్నా చేస్తున్న కాలనీ వాసులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): వాయుకాలుష్యం వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతున్నాయని దాని నుంచి కాపాడాలని కోరుతూ ఓ ఆర్ఎంసీ ప్లాంట్ ఎదుట తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అంకుర కాలనీ వాసులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి శనివారం మాట్లాడుతూ ఆర్ఎంసీ ప్లాంట్‌లు విడుదలచేసే వాయుకాలుష్యం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. అలాగే కాలనీలోని సోలార్ విద్యుత్ ఉత్పత్తి కూగా తగ్గిందని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీధర్, దినేష్, గణేష్, రఘురాం రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

నారాయణఖేడ్: స్థానిక జీవన్ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతుండగా తనతోపాటు అభ్యర్థి సురేశ్ షెట్కార్ పాల్గొననున్నట్లు చెప్పారు. నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రూ.81.35లక్షల 'అమ్మ ఆదర్శ' నిధులు

పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పన



అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికైన కంది పాఠశాల

కంది(సంగారెడ్డి): ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కంది మండలానికి రూ.81.35లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో పాఠశాలలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా, కిటికీలు, తలుపులు, టైల్స్ ఏర్పాటు లాంటి పనులను చేపట్టనున్నారు. కంది మండలంలో 37ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అమ్మ ఆదర్శపాఠశాల నిధులతో పనులు చేపట్టేందుకు 23 పాఠశాలలను ఎంపిక చేశారు. ఒక్కో పాఠశాలలో రూ.5 లక్షలకు మించకుండా నిధులు ఖర్చు చేయనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ పనులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్యల అధ్యక్షుల ఆధ్వర్యంలో చేపడుతుండగా పంచాయతీ రాజ్, ఆర్ అండ్ డీ ఏఈలు పర్యవేక్షించనున్నట్లు తెలిసింది. ఈమేరకు ఎంపీపీ కార్యాలయంలో నాలుగు రోజుల క్రితం అమ్మ ఆదర్శబడి పథకంలో ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, మండల విద్యాధికారి వెంకట నర్సింహులు, ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ డీ, ఇరిగేషన్ శాఖల ఏఈలతో సమావేశం నిర్వహించి పనులు చేపట్టడంపై చర్చించారు. పనులు పూర్తయితే రానున్న విద్యాసంవత్సలో విద్యార్థులకు సౌకర్యాలు అందే అవకాశం ఉంది.

ప్రభుత్వం మెడలు వంచైనా ఆదుకుంటాం

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

జోగిపేట (అందోల్): ఎన్నికల సమయంలో రైతు భరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 'రైతు దీక్ష' కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడలు వంచైనా రైతులను ఆదుకుంటామన్నారు. అధికారాన్ని చేపట్టి మూడు నెలలు కావొస్తున్నా ఇప్పటికీ గత ప్రభుత్వాన్నే ఆడిపోసుకుంటున్నారని వాపోయారు. వేసవిలో కరెంటు, నీటి కష్టాలుంటాయని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. దీంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లిఫ్టుపథకం ద్వారా అన్ని గ్రామాలకు నీరందేలా చర్యలు తీసుకున్నామన్నారు. కేసీఆర్ వారం రోజులుగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు. వారికి మేమున్నామనే భరోసా కల్పించేందుకే ఈ దీక్ష కార్యక్రమాలకు కేసీఆర్ పిలుపునిచ్చారన్నారు. రైతులకు వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అధ్యక్షుడు రామాగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నారాయణ, డీబీ నాగభూషణం, లక్ష్మీకాంతరెడ్డి, విజయ్‌కుమార్, వీరప్ప, వీరారెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

'జన జాతర'కు కాంగ్రెస్ శ్రేణులు



పటాన్‌చెరు టౌన్: జెండాను ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు

జోగిపేట(అందోల్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ శంకరంపేట సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ చౌరస్తాలో జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల శంఖారావం తుక్కుగూడ నుంచి ప్రారంభమవుతుందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటేశం, సురేష్, ప్రవీణ్, ప్రదీప్ గౌడ్, దుర్గేష్, చందర్, శ్రీను, కృష్ణ, శరత్ బాబు, శ్రీనివాస్ గౌడ్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా కృషి..

రాయికోడ్(అందోల్): మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తుక్కుగూడలో జన జాతర సభకు తరలివెళ్లారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలిపొందడం ఖాయమని పార్టీ బ్లాక్, మండల, యూత్ అధ్యక్షుడు అంజయ్య, బి.నర్సింహులు, ప్రభాకర్, మాజీ సర్పంచ్ కేదారినాథ్ పాటిల్‌లు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.

ర్యాలీని ప్రారంభించిన కాటా శ్రీనివాస్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: తుక్కుగూడలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రారంభించారు.

బెల్టు షాపులపై దాడుల్లో ఆరుగురు అరెస్టు

ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి



మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని పలు గ్రామాల్లోని బెల్టుషాపులపై దాడిచేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి తెలిపారు. శనివారం హత్నూర ఐటీ కాలనీలోని కిరాణా దుకాణంలో మద్యం విక్రయిస్తుండగా రాకేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. సిరిపురంలో గణేష్, చందాపూర్లో శ్రీనివాస్ రెడ్డి, బోరుపట్ల గ్రామంలో ప్రమీలతో పాటు గడ్డమీది శ్రీనివాస్, గుండ్లమాచునూరులో అంజా గౌడ్ అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో దాడులుచేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. దాడులలో ఎస్ఐ సందీప్, డీటీఎఫ్ ఎస్ఐ అనుదీప్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ కళాశాలలు

గుర్తింపు రద్దు చేయాలి: ఏబీవీపీ



వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

సంగారెడ్డి అర్బన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ విభాగ్ హాస్టల్ కన్వీనర్ తానాజీ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ర్యాంకులే లక్ష్యంగా నాడుస్తున్న కార్పొరేట్ నారాయణ, శ్రీచైతన్య వంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శశాంక్, దినేష్, నిఖిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



పూర్ణాహుతిలో పాల్గొన్న ఈఓ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): వీరన్నగూడలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. రథాన్ని లాగేందుకు భక్తులు బారులు తీరారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈఓ శశిధర్, నిర్వాహకులు సోమయ్య ఆధ్వర్యంలో శనివారం స్వామివారికి దోపుసేవ, మిరిమిడి, పూర్ణాహుతి నిర్వహించారు.

శ్లోకాద స్కూల్ అడ్మిషన్లు ఆపాలి

సంగారెడ్డి అర్బన్: అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న శ్లోకాద స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేశ్ డిమాండ్‌చేశారు. ఈ మేరకు శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భవనం పూర్తికాకుండానే, అనుమతి లేకుండానే స్కూల్ యజమాన్యం అడ్మిషన్లు తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని అడ్మిషన్ ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, కార్తీక్ ప్రవీణ్, కుమార్, అఖిల్, మహేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల వద్ద అన్నిసౌకర్యాలు కల్పించాం

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కొమురయ్య



హత్నూర(సంగారెడ్డి): ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కొమురయ్య

హత్నూర(సంగారెడ్డి): గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కొమురయ్య పిలుపునిచ్చారు. హత్నూర, సిరిపుర నాగుల్దేరుపల్లి, దౌల్తాబాద్, దౌలాపూర్, నవాపేట, మంగాపూర్, ఎల్లమ్మగూడ, వడ్డేపల్లి, గుండ్లమాచునూర్, దేవులపల్లి తదితర గ్రామాలలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు పలు గ్రామాల ఐకేపీ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు..

వట్‌పల్లి(అందోల్): ఖాదిరాబాద్‌లో శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సీఈఓ శ్రీకాంత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకూడదని, కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2203, సాధరణ రకానికి క్వింటాలుకు రూ.2183 మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి, రవికుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్ రైతు వేదికలో..

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): పెద్దాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి అనిత ప్రారంభించారు. నందికంది పీఏసీఎస్ సీఈవో శ్వేత, వ్యవసాయ విస్తరణ అధికారి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.